
# లోన్లీ హార్ట్స్

-మయూర



"జీవితం చాలా భయంకరమైంది. ఆనంద శిఖరాల పైకి ఎంత నిదానంగా ఎక్కిస్తుందో దుఃఖసాగరంలోకి అంతకు రెట్టింపు వేగంతో పడ దోస్తుంది. డౌన్ ది లైఫ్. నా జీవితంలో అదే జరిగింది. సరళ బ్రతికున్న రోజుల్లో ఎంత ఆనందం అనుభవించానో ఆమె పోయాక అంతకన్నా లక్షరెట్లు నరకం చవిచూస్తున్నాను."

వినాయక్ పకపకా నవ్వాడు. "మైడియర్ ఫెలో, జీవితాన్ని ఆనందంగా అనుభవించడం ఒక ఆర్ట్. గతం ఒక పీడకల. భవిష్యత్తు ఒక సుందరస్వప్నం. ఆ రెండింటి మధ్యా నీ ముందు నిలిచివున్న నేడే నిజమైన నిజం. దుఃఖం నుంచి మనిషిని బయటపడేసే మార్గాలు కావల్సినన్ని వున్నాయ్."

"అలాంటి మార్గం ఒకటినాకు చూపించగలవా?" ఛాలెంజి చేస్తున్నట్టుగా అన్నాడు విజయ్.

"తప్పకుండా చూపించగలను. అసలందుకే నిన్నీ క్లబ్బుకి పిలిచాను. కొంచెం సేపు ఓపిక పట్టు మరి."

విజయ్ మూడీగా విస్కీ సిప్ చేస్తూ కూర్చున్నాడు. అతని వాలకం చూస్తే తన మాట సీరియస్‌గా తీసుకున్నట్టు లేదు. వినాయక్ అతని చెయ్యందుకుని మృదువుగా నొక్కాడు.

"విజయ్! నువ్వు నా ప్రాణ స్నేహితుడివి. సరళ మరణం నీ మీద ఎలాంటి ప్రభావం చూపించిందో నాకు తెలుస్తూనే ఉంది. బిజినెస్ పట్టించుకోవడం మానేశావ్. ఎన్నడూ లేంది తాగుడుకి అలవాటు పడ్డావ్. సరళ స్థానంలో మరో జీవిత భాగస్వామిని ఎంచుకోలేవా?"

"ఆ ప్రశ్నకు నేను సమాధానం చెప్పక్క ర్లేదు. సరళ స్థానంలో మరొకర్ని కనీసం నేను వూహించుకోలేనని నీకు బాగా తెలుసు."

"ప్రపంచం చాలా విశాలమైంది. మనసుం టే మార్గమే లేకపోదు" అంటూ ఆగిపోయా డు వినాయక్.

సాదా దుస్తుల్లో వున్న ఒక వ్యక్తి నేరుగా వాళ్ళున్న చోటికి నడుచుకుంటూ వచ్చాడు.

"విజయ్! మీట్ మిస్టర్ పరశురాం. వీ తో నాకు ఇటీవలే పరిచయం ఏర్పడింది. వా ఆసక్తికరమైన వ్యక్తి. నీ సమస్యకు పరిష్కా

## ఈ వార

వీరు చూపించగలరు" అన్నాడు వినాయ

"మిస్టర్ విజయ్! వినాయక్ గార గురించి నాకంతా చెప్పారు. మీలాంట కోసమే నేనూ నా మిత్రులు కలిసి ఒక సం ఏర్పాటుచేశాం. దాని పేరు లోన్లీ హార్ట్స్ యేషన్" చెప్పాడు పరశురాం.

"పేరు ఆసక్తికరంగా వుంది" ఆసక్తి చూపించకుండానే అన్నాడు వి

"మా సంఘం చేపట్టిన కార్యక్రమ ఆసక్తికరంగానే వుంటుంది. జీవితం తనం అనుభవిస్తున్న మీలాంటి సంఘంలో సభ్యులు. మీరు మా సభ్యులుగా చేరితే మీకు మరో న ల టెలిఫోన్ నెంబర్లు ఇస్తాం. సభ్యుల వివరాలు కూడా ఆ టెలి వుంటాయి. ఆ నలుగురిలో మీ ని తోడుగా ఎంచుకోవచ్చు.

మిస్టర్ విజయ్. మేము ...ల్ హౌస్ కాదు. ఆ వలు ...జంగా మీలాగే జీవితంలో ...భవిస్తున్నవాళ్ళు. వాళ్ళకీ ... తోడుకావాలి. మీకు మేమి ...బర్‌కు రింగ్‌వేసి ఆ వ్యక్తితో ...కోవచ్చు."

...నేను నచ్చకపోతే?"

...కాన్సిలవుతుంది. మీరు మరో ...వాల్సి వుంటుంది."

...ంచుకునే వ్యక్తితో సంబంధాలు ...య్? ఐ మీన్ — ఎలా వుంచు


...మీ వ్యక్తిగతమైన అభిరుచి మీద వుంటుంది. కొందరు కేవలం మా ...కోసం మా సంఘంలో చేరుతారు. ...రు పుస్తకాలు, సినిమాలు, ఆర్ట్ వంటి ... తోడుకోసం చేరుతారు. ఇంకొందరు ... సెక్స్‌కోసం చేరుతారు. సభ్యులు పర ...లాంటి సంబంధాలు నెలకొల్పుకుంటూ ...ంతో మాకు నిమిత్తం లేదు. ఒంటరిగా ...రికి తోడు ఏర్పాటు వేయడమే మా

## ...ంగారకథ

...యం. జీవితంలో ఒంటరితనం అనేది ఎంత ...యంకరమైందో మేము అర్థం చేసుకోగలం ...స్టర్ విజయ్. నా మాట నమ్మండి— మా ...ంఘం ద్వారా పరిచయం ఏర్పడి అభిరుచులు ...కమై వివాహాలు చేసుకున్న వారు కూడా వున్నా ...రు. అలాంటివి మా సంఘం సాధించిన ఘన విజయాలుగా మేము భావిస్తాం" పరశురాం కం ...ఠస్వరంలో గర్వం తొణికిసలాడింది.

"ఐసీ! మీ సంఘంలో చేరడానికి నిబంధన లేమిటి?"

"మగవారైతే వెయ్యిరూపాయలు ప్రవేశరుసుము చెల్లించాలి. స్త్రీలకు సభ్యత్వం ఉచితం. మేమీ సంఘం కేవలం ముప్ఫై మంది సభ్యుల తో ప్రారంభించాం. ఇప్పుడు మా సంఘంలో సభ్యత్వం మూడువేలకు చేరుకుంది."



మీ సంఘం చట్టబద్ధమైందేనా? అంటే,
ట్టప్రకారం రిజిస్టరు చేశారా?''

పరశురాం ఇబ్బందిగా మొహం పెట్టాడు.
మాది వ్యక్తుల మధ్య సత్సంబంధాలు ఏర్పాటు
యడానికి ఉద్దేశించిన సంఘం మిస్టర్ విజయ్
ందులో చట్టం ప్రసక్తి దేనికి రావాలో నాకర్థం
వడం లేదు. అయినా మా సభ్యుల వివరాలు
హస్యంగా వుంచడం మా ధర్మం. కాబట్టి
ంఘాన్ని రిజిస్టర్ చేసే ప్రసక్తే లేదు''
న్నాడు.

విజయ్ నవ్వాడు. ''అయాం సారీ మిస్టర్
రశురాం. మీ సంఘం మీద నాకెలాంటి
సక్తి లేదు...... వినాయక్, నిన్ను డిసప్పొ
యింట్ చేస్తున్నందుకు ఏమీ అనుకోవద్దు''
అంటూ గ్లాసులో మిగిలిన ద్రవం ఖాళీ చేసి ఒంటరిగా అక్కడ్నించి లేచి వెళ్ళిపోయాడు.

ఆ ఇద్దరూ అతని వంకే చూస్తుండిపోయారు.

ఆ మర్నాడు విజయ్ ఆలస్యంగా నిద్ర లేచాడు.

ఆలస్యంగా మేలుకోవడం అతని దినచర్యలో భాగమైపోయింది. లేస్తూనే అతనికి మధువుకావాలి. లేకపోతే సరళ జ్ఞాపకాలు వేదించనారంభిస్తాయి.

అతను గ్లాసులో విస్కీ పోసుకోబోతూ ఆగిపోయాడు. విస్కీ బాటిల్ పక్కనే పొడుగాటి బ్రౌన్ కవర్ ఒకటుంది. ఇదెలా వచ్చింది? పని కుర్రాడు తెచ్చిపెట్టి వుండాలి. అపార్ట్‌మెంటు డూప్లికేటు తాళం చెవి అతని దగ్గరుంది. పొద్దున్నే వచ్చి గదులు శుభ్రం చేసి వెళ్తుంటాడు.

విజయ్ ఆ కవరందుకున్నాడు.

అందులో వినాయక్ రాసిన ఉత్తరం ఉంది.

డియర్ విజయ్,

నీ సభ్యత్వరుసుము నేను చెల్లించాను. జీవితంలో ఒంటరితనం చాలా భయంకరమైంది. ఈ రూపంగానైనా నీకో తోడు దొరకాలని నేను ప్రగాఢంగా ఆకాంక్షిస్తున్నాను.
విష్‌యూ బెస్టాఫ్ లక్,

నీ
వినాయక్.

ఆ ఉత్తరంతో పాటు మరికొన్ని కాగితాలున్నాయి. అందులో సభ్యుల వివరాలున్నాయి. విజయ్ వాటిలో పేర్లు చదివాడు. ఆ నాలుగూ స్త్రీల పేర్లే. వాళ్ళూ తన ఏజ్ గ్రూప్‌కు చెందినవాళ్ళే— ముప్పై, ముప్పై అయిదేళ్ళ మధ్య.

విజయ్ ఆ కాగితాలు చింపేయబోయాడు. అయితే ఎందుకో అలా చేయలేకపోయాడు.
కొద్దిక్షణాలు ఆ నాలుగు పేర్లూ పరీక్షించి తనకే పేరు నచ్చుతుందో చూశాడు.

అనుపమ.

ఈ పేరు బావుంది.

టెలిఫోన్ దగ్గరికి లాక్కుని అనుపమ నెంబర్ డయల్ చేశాడు.

''హలో?'' వినిపించింది.

కంఠస్వరం తియ్యగా ఉంది. సరళ గొంతులాగే టెలిఫోన్ చేసినప్పుడు సరళ గొంతు కూడా ఇలాగే మధురంగా వినిపించేది.

''మిస్ అనుపమ?'' అడిగాడు.

''మిస్ కాదు, మిసెస్ అనుపమ.''

''అయాం సారీ! మిసెస్ అనుపమ. .''

''మీ పేరు విజయ్ కదూ?''

''మీకెలా తెలుసు?''

''పరశురాం గారు మీ వివరాలిచ్చారు. మీరు నాకు టెలిఫోన్ చేయవచ్చునని కూడా చెప్పారు.''

ఆమె గొంతు స్నేహపూర్వకంగా వుండడంతో అతన్లోని తటపటాయింపు తగ్గింది.

''వెల్, మొదట నాకిలాంటి సంఘాల మీద నమ్మకం లేదు. అసలు మీకెందుకు ఫోన్ చేస్తున్నానో నాకే తెలీదు'' అన్నాడు.

''ఎందుకైనా, ఫోన్ చేశారుగా. అది చాలు.''

''అనుపమ గారూ, మీకు నా మీద ఇంట్రెస్టు దేనికి కలిగింది?''

''కలిగిందని మీకెవరు చెప్పారు? కలుగుతుందేమో చూడాలి'' అందామె.

''సరే, ఎలాగూ ఫోన్ చేశాను కాబట్టి లెట్స్ హేవ్ ఎ బిగినింగ్. మనిద్దరం ఓ చోట కలుసుకుందాం. ఎక్కడ కలుసుకోవాలో చెప్పండి.''

''ఎక్కడో అవసరం లేదు. మీరు నా అపార్ట్‌మెంటుకే రావచ్చు.''

''మీ అపార్ట్‌మెంటుకా!''

''అలా ఆశ్చర్యపోతారేం? మనది లోన్లీ హార్ట్స్ అసోసియేషన్ అనేది మర్చిపోతున్నారు. నేను ఒంటరిగానే వుంటున్నాను. నా అడ్రసు మీ దగ్గరుంది.''

''ఆల్ రైట్. ఈ సాయంత్రం వస్తాను.''

''యువార్ వెల్‌కం.''

అతను ఆ సాయంత్రం అనుపమ అపార్ట్‌మెంట్ చేరుకున్నాడు. ఆమే తలుపు తెరిచింది.

''వెరీ నైస్ అపార్ట్‌మెంట్. చాలా అందంగా తీర్చిదిద్దుకున్నారు'' మెచ్చుకోలుగా అన్నాడతను.

''కూర్చోండి. కాఫీ తెస్తాను'' అందామె వెనక్కి తిరుగుతూ.

ఆమె సరిగ్గా అతనూహించినట్టుగానే ఉంది. సాదా సీదాగా. చూస్తూనే మళ్ళీ చూడాలనిపించే అద్భుత సౌందర్యరాశి కాకపోవచ్చు. కానీ ఆమె రూపురేఖలు ఆహ్లాదకరంగా వున్నాయి. అస్సలు మేకప్ చేసుకోలేదు. మేకప్ చేసుకుంటే మరింత అందంగా కనిపిస్తుందేమో. అయితే మేకప్ చేసుకునే ఆడ వాళ్ళంటే అతనికీ ఇంట్రెస్టు లేదు. సరళ కూడా మేకప్ చేసుకునేది కాదు.

''మీరు ఫోన్లో అడిగిన ప్రశ్న నేనూ అడగొచ్చా?'' ఇద్దరూ కాఫీ తాగుతుండగా అడిగిందామె.

''ఏమిటా ప్రశ్న?''

''నేనంటే మీకెందుకు ఆసక్తి కలిగింది?''

''అదా! నిజం చెప్పాలంటే మీ వివరాలేవీ నేను చూడలేదు. పరశురాం గారు నాకు నలు

పాఠకులకు

ఈ కథ కల్పితం. అయినా లోన్లీ హార్ట్స్ వంటి సంఘాలు నిజంగానే ఉన్నాయి. కలకత్తా, బొంబాయి, ఢిల్లీ వంటి నగరాల్లో అలాంటివి నడుస్తుంటాయి. హైదరాబాదులో కూడా ఒక సంఘం వుందని వినికిడి. ఆ వివరాల మీదే ఈ కథ అల్లడం జరిగింది. అయితే ఈ కథలో పాత్రలూ, సంఘటనలూ కేవలం కల్పితాలు. ఎవర్నీ ఉద్దేశించి రాసినవి కాదు.

— రచయిత.

గురి పేర్లిచ్చారు. ఆ నాలుగు పేర్లలో నాకెందుకో మీ పేరు నచ్చినట్టనిపించింది. మీ నెంబరుకు ఫోన్ చేశాను" అన్నాడతను.

"అంటే, పేరుని బట్టి మీకు నేను నచ్చానన్న మాట."

"అది కూడా నాకు స్పష్టంగా తెలీదు. చెప్పాగా, అసలు మీకెందుకు ఫోన్ చేశానో నాకే తెలీదు."

"ఇలాంటి సంఘాల మీద మీకు నమ్మకం లేదన్నారు. అయినా మీకు తోడు దొరుకుతుందేమోననే అజ్ఞాతమైన ఆశే మీరు ఫోన్ చేయడానికి ప్రేరేపించి వుండవచ్చంటారా?"

"కావచ్చు"

"ఒక విషయం చెప్పండి. నా పేరున్నంత అందంగా నేను లేననుకోండి. అప్పుడూ మీరు నాతో స్నేహం కొనసాగించాలనుకుంటారా?"

"తెలీదు."

ఆమె నవ్వేసింది.

"మన పరిచయం మరీ విచిత్రమైన పరిస్థితుల్లో కాకపోయినా కొత్తరకంగా జరిగింది. చూద్దాం ఎంతదూరం పోతుందో" అంది.

అది మొదలు.

వాళ్ళిద్దరూ దాదాపు ప్రతీరోజూ కలుసుకోవడం ప్రారంభించారు. ఒక్కోసారి కుదరకపోతే ఫోన్లోనైనా మాట్లాడుకోవడం అలవాటైంది. ఫోన్లో కూడా ఆమె గంటల తరబడి మాట్లాడుతూ వుండిపోయేది.

"అనుపమ గారూ, మీరు లోన్లీ హార్ట్‌గా ఎందుకు మిగిలిపోయారు?" అడిగాడతను ఒకసారి.

"నిజంగా మీకు తెలీదా?" అడిగిందామె.

అతను తల అడ్డంగా వూపాడు.

ఆమె మొహం గంభీరంగా మారింది.

"మా వారు నాకు విడాకులిచ్చారు."

అతను కారణం అడగలేదు. ఆ విషయం గురించి మాట్లాడ్డం ఆమెకిష్టం లేదని తెలుస్తూనే ఉంది. 'మా వారు' అనడంతో తన భర్తపట్ల ఆమెకింకా గౌరవభావం మిగిలి వుందనుకోవాలా? అతను తిరిగొస్తే ఆమె మళ్ళీ తన జీవితంలో ప్రవేశం కల్పిస్తుందా?

ఆమె నెమ్మదిగా లేచి వెళ్ళి కిటికీ దగ్గర నిలబడింది. ఆమె అపార్ట్‌మెంటు థర్డ్ ఫ్లోర్లో ఉంది. ఆ కిటికీ దగ్గర నిలబడితే కింద రోడ్డు మీద వచ్చేపోయే వాహనాలు బొమ్మల్లా కనిపిస్తున్నాయి.

అతను లేచి వెళ్ళి ఆమె చెం[illegible] చేతిలోకి తీసుకున్నాడు.

"అయాం సారీ. ఇంకెప్పుడూ అలాంటి ప్రశ్న అడగను" అన్నాడు.

ఆమె నిదానంగా అతనివైపు తిరిగింది. ఆమె కళ్ళు అతని కళ్ళలో ఏదో వెతుకుతున్నట్టుగా చూశాయి.

ఆమె చెయ్యింకా అతని చేతిలోనే వుంది.

అతని రెండో చెయ్యి ఆమె నడుమును చుట్టుకోవడం చాలా సహజంగా జరిగిపోయింది. ఆమె అతన్ని హత్తుకుపోవడం, వాళ్ళిద్దరి పెదవులూ ఏకమవడం అంతకన్నా సహజంగా జరిగిపోయాయి.

అతనామెను సోఫా దగ్గరికి నడిపించుకుంటూ వెళ్ళాడు. ఆమెను తన వళ్ళో కూర్చోబెట్టుకుని మొహం నిండా ముద్దులు కురిపిస్తూ మళ్ళీ పెదాలందుకున్నాడు. ఆమె పైట ముందే నేలపైకి జారిపోయింది. ఓ వంక ఆమె అధరామృతం జుర్రుకుంటూనే కుడిచెయ్యి నడుం మీద రాపాడిస్తూ నిదానంగా చీర కుచ్చెళ్ళ పైకి నడిపించాడు.

"ఊహూ, వద్దు" ముడుచుకుపోతూ గొణిగిందామె.

మునివేళ్ళతో అల్లరిగా గిలిగింతలు పెట్టేసరికి బిగువు సడలి ఆమె నడుము చేపపిల్లలా గిలగిల్లాడింది. అదే అదునుగా అతనామె చీరకుచ్చెళ్ళు పట్టి లాగేశాడు.

ఆమె మరింక బెట్టుచేయడం మానేసి లతలా అతన్ని పెనవేసుకుపోయింది. అతను అనుభవజ్ఞుడు. శృంగారంలో ఆమె కూడా అనుభవజ్ఞురాలే. ఇద్దరూ తన అనుభవాల్ని ఒకరి మీదొకరు ప్రయోగించుకుంటున్నారు.

అతని చెయ్యి ఆమె పెట్టీకోట్ స్ట్రాప్ తొలగించింది.

ఆమె తువ్వున అతని వళ్ళోంచి లేచి ఎదురుగా నిలబడే సరికి చీర, పెట్టీకోట్ పాలరాయి మీద నుంచి జారినట్టు నడుం మీద నుంచి జారిపోయాయి.

ఆమె జఘనసీమ అనాచ్ఛాదితమైపోయింది.

అతని కళ్ళు మిరుమిట్లు గొలుపుతున్నాయి. లోతైన నాభి కింద పడుతూనే ఏదో విస్ఫోటనం జరిగినట్టు నలుదిశలా చెదిరిపోతోంది చూపు.

ఆమె రెండు చేతుల్తోనూ స్వయంగా జాకెట్టు హుక్స్ ఒక్కొక్కటి తొలగిస్తుంటే అతను మంత్రముగ్ధుడైనట్టు చూస్తున్నాడు. జాకెట్టుతో పాటు బ్రా కూడా వంటి మీద నుంచి తొలగించడానికి ఆమె రెండుచేతులూ పైకెత్తేసరికి అతను సుడిగాలిలా ఆమెను చుట్టుకుపోతూ బాహుమూలలో చుంబించాడు. తర్వాత రెండుచేతుల్తోనూ ఆమెను అమాంతం పైకెత్తేసి బెడ్‌రూంలోకి తీసుకెళ్ళాడు.

కాసేపట్లోనే వాళ్ళిద్దరి నగ్నదేహాలూ వెచ్చగా ఫోంబెడ్ మీద పాముల్లా పెనవేసుకుపోతున్నాయి. పూలచెండ్లలా వున్న ఆమె వక్షోజాల మధ్య లోయలో ప్రగాఢంగా ముద్దుపెట్టుకుంటూ అతను మునిపంట మృదువుగా స్తనాగ్రాలు కొరికాడు.

ఆమె సౌందర్యం కమలంలా విరిసి అతనికి స్వాగతం పలికింది. ఆ మరుక్షణం ఇద్దరూ ఏకమైపోయారు.

ఆ క్షణంలో ఆమె గొంతులోంచి వెలువడిన కులకూజితం అతని హృదయతంత్రులు మీటింది.

ఆ రోజునుంచీ వాళ్ళిద్దరూ స్నేహం పరిహద్దులు అతిక్రమించి ప్రేయసీ ప్రియులుగా మారి

## స్నేహం ప్రేమ





పూజాభట్, కమల్ సదన్, రాహుల్ రాయ్, మనీషా కొయిరాలా, రవీనా టాండన్, దీపక్ తిజోరీ కలిసి మెలిసి తిరుగుతున్నారట. అందరూ కలిసే డాన్స్‌లు చేస్తున్నారట! అర్ధరాత్రి వరకు కారుల్లో షికార్లు కూడా చేస్తున్నారట!

ఈ గ్రూప్‌లో రవీనా టాం[illegible], దీపక్ తిజోరీల మధ్య వున్న స్నేహం చాలా గాఢమైనదిగా మారింది. పూజాభట్ రాహుల్— మనీషాలది మాత్రం స్నేహం పరిధి దాటి ప్రేమ వరకు దారి తీసిందట. రవీనా— దీపక్‌లు మాత్రం కేవలం స్నేహంగా వున్నారట.

పాపం! అజయ్ దేవగన్‌కి ఇంకా ఎవరూ దొరికలేదట స్నేహం చేయడానికి!

పోయారు. అతనికి రోజుకొక్కసారైనా ఆమెను చూడనిదే పిచ్చివాడైపోయే పరిస్థితి ఏర్పడింది.

"అనూ, మన మధ్య ఈ సంబంధం నీకు మనస్తాపమైతే కలిగించడం లేదుగా?" అనాహ్లాదితంగా వున్న ఆమె వక్షద్వయాన్ని అరచేత్తో మృదువుగా నిమురుతూ అడిగాడో రోజు.

"నీకా సందేహం ఎందుకొచ్చింది? నీతో గడుపుతున్న ప్రతి ఒక్క క్షణాన్నీ నేను ఎంజాయ్ చేస్తున్నాను" అందామె అతని చేతిమీద చెయ్యి వేస్తూ.

"థ్యాంక్యూ అనూ, థ్యాంక్యూ వెరీమచ్" అంటూ మరోసారి ఆమెను ఆక్రమించుకున్నాడతను.

ఆ రోజున ఆమెతో సమాగమం అద్వితీయంగా వున్నట్టనిపించింది.

అనుపమ సాన్నిధ్యంలో అతని మనసులో సరళ రూపం క్రమంగా మరుగున పడనారంభించింది. విస్కీతో ఇప్పుడు అవసరం వుండడం లేదు. అతని ఆలోచనల్ని పూర్తిగా అనుపమే ఆక్రమించుకుంది.

వినాయక్ వచ్చాడో రోజు.

"మైడియర్ ఫెలో, ఎలా సాగుతోంది జీవితం?" వస్తూనే అడిగాడతను.

"వినాయక్, నీకు కృతజ్ఞతలు ఎలా చెప్పుకోవాలో తెలియడం లేదు" అంటూ అనుపమతో తనకేర్పడిన సంబంధం గురించి వివరంగా చెప్పుకొచ్చాడు విజయ్.

"ఎక్సలెంట్! అంటే, మళ్ళీ మామూలు ప్రపంచంలో పడ్డావన్నమాట. ఇప్పుడేం చేద్దామనుకుంటున్నావ్?"

"ఏం చేయడమేమిటి? అనుపమని పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాను. ప్రస్తుతం ఆమె లేని జీవితం నాకు వ్యర్థమనిపిస్తోంది."

"అయితే ఇంకేం? శుభస్య శీఘ్రం. సక్సెస్‌ఫుల్ డేటర్ల లిస్టులో మీ పేర్లు కూడా చేరబోతున్నాయన్న మాట. పరశురాం ఇది వింటే సంతోషిస్తాడు. అనుపమతో పెళ్ళి విషయం ప్రస్తావించావా?"

"ఇంకా లేదు. ఈ రోజే ప్రపోజ్ చేయబోతున్నాను."

"గో అహెడ్. విష్ యూ బెస్టాఫ్ లక్." అన్నాడు వినాయక్.

విజయ్ ఆ రోజంతా చాలా ఎగ్జయిటింగ్‌గా గడిపాడు. రిజిస్ట్రార్ ఆఫీసులో నిరాడంబరంగా తమ పెళ్ళి జరిగిపోతుంది. వినాయక్, పరశురాం సాక్షి సంతకాలు చేస్తారు. అనుపమని కలుసుకునే క్షణం కోసం అతని మనసు ఉవ్విళ్ళూరసాగింది.

సాయంత్రమయ్యే సరికి గాలిలో తేలిపోతున్నట్లుగా ఆమె అపార్ట్‌మెంటు చేరుకున్నాడు.

ఎదురుగా తలుపు తెరిచే ఉంది.

ఉత్సాహంగా లోనికి అడుగుపెట్టిన వాడల్లా ఒక్కసారిగా ఆగిపోయాడు.

ఎదురుగా అనుపమతో పాటు మరో వ్యక్తి కూర్చొని వున్నాడు.

విజయ్‌ని చూస్తూనే అనుపమ మొహం వికసించింది.

హజ్బెండ్!

అతని కాళ్ళలో ఒక్కసారిగా శక్తి ఉడిగిపోయినట్టయింది. మనసేదో కీడు శంకించసాగింది. యంత్రికంగా ఆ మనిషితో కరచాలనం చేశాడు.



కదామరి!

నందిత: "మానసా మీ వారు ఉత్తరం వ్రాస్తుంటే ఎందుకు ఆయనను ఊపుతావు."
మానస: "ఆయన కండక్టర్ కదా?"
— బిలకంటి రత్నబాబూరావు, మల్లకల్.

"విజయ్! మా మధ్య స్పర్థలన్నీ తొలగిపోయాయి. మా వారు నా దగ్గరికి తిరిగొచ్చేశారు. మేమిద్దరం రేపే రిజిస్ట్రార్ ఆఫీసులో పునర్వివాహం చేసుకోబోతున్నాం. నీ చేతుల మీదుగా ఈ పెళ్ళి జరిపించాలి" అందామె.

అయిపోయింది.

తానేర్పరుచుకున్న గాలిమేడలు ఒక్కొక్కటిగా కూలిపోతున్న అనుభూతి కలిగింది.

'మరి నేనేం కావాలి? అనదుగుదామనుకున్నాడు' అనలేకపోయాడు. గొంతుకేదో అడ్డుపడ్డట్టయ్యింది.

అనుపమ కళ్ళు మెరిసిపోతున్నాయ్.

అతను అతికష్టం మీద శక్తి కూడదీసుకొని లేచి వచ్చింది. పెదవుల మీద నిరునవ్వు లాంటిది మేనేజ్ చేయగలిగాడు.

"కంగ్రాట్యులేషన్స్ అనుపమా! విష్ యూ ఎ హేపీ మేరీడ్ లైఫ్" అన్నాడు.

## క్రీస్తుపూర్వం—సెక్స్

క్రీస్తు పూర్వం నలభై రెండు, క్రీస్తు శకం ముప్ఫయి యేడు మధ్యకాలంలో ఉండే రోమన్ చక్రవర్తులందరూ—పక్కా సెక్స్ వాంఛలు కలవారుగా వుండేవారని కొన్ని పాత గ్రంథాలు చెప్పుతున్నాయి.

ఈ మగ చక్రవర్తులే కాకుండా రాజులు ఇతర బంధువులు కూడా కామవాంఛలతో విచ్చలవిడి శృంగారానికి బానిసలుగా ఉండేవారట.

రాజులు, చక్రవర్తులు కోరుకుంటే వాళ్ళ శృంగారానికి లోటేమిటుంది— అన్నట్లు కోరిన విధంగా సెక్స్ కోరికలు తీర్చుకునే వారట.

ఆ కాలంలో రోమన్ చక్రవర్తుల ఏకాంత మందిరాల్లో రకరకాల శృంగార భంగిమల చిత్రాలు, అసహజ శృంగార చిత్రాలు, జంతు సంభోగ చిత్రాలు విరివిగా గోడలకు వేలాడబడి ఉండేవట.

వయసులో ఉండే చక్రవర్తులయితే దాదాపు యాభై అరవై మంది ఆడాళ్ళను ఎల్లవేళలా నగ్నంగా ఉంచుతూ రకరకాల శృంగారాల్లో తేలిపోతుండేవారట. వాళ్ళకు ఓపిక తగ్గిపోయిన తర్వాత కొంతమంది బలమయిన యువకులను ఎన్నుకుని, వారిని అక్కడుండే స్త్రీలతో రమించమని, వాళ్ళ రతి క్రీడలను చూస్తూ ఆనందించేవారు.

అంతేకాకుండా అనువైన కొన్ని ఆడ జంతువులను మగాళ్ళు రమించడం చూస్తూ కూడా ఆనందపడేవారే. ఆ కాలం నుండి 'బెస్టియాలిటీ' అంటే జంతువులతో మనుషుల సెక్స్ క్రీడ అప్పటి నుండే మొదలయిందని వాళ్ళ గ్రంథాల్లో ఉన్నాయి.

ఇక అక్కడ రాణులు కూడా సెక్స్ విషయంలో ఏ మాత్రం వోటు చేసుకోకుండా అతిగానే తృప్తి పడేవారట.

ఒక్కొక్క రాణి ప్రతీ రాత్రికి ఒక వీరుడో, బలాఢ్యుడో కోరుకుంటూ సాటుమాటు రంకులు విపరీతంగా సాగించేవారట.

ఆ కాలంలో ఒక్కొక్క రోమన్ రాణి దాదాపు వంద నుండి మూడొందల మంది వరకూ బలవంతులతో సెక్స్ సుఖాలు పొందిన దాఖలాలున్నాయట.

— ముద్దా విజయలక్ష్మి.